విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
మంగళవారం 3 ఫిబ్రవరి 2026

# టీడీపీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

- అంబటి రాంబాబు, జోగి రమేష్ లపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం..
- ప్రజాస్వామ్యంపైన, భారత రాజ్యాంగంపైన దాడులుగా పరిగణిస్తున్నాం..
- మాజీ మంత్రులకే రక్షణ కరువైతే.. సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి?
- బీసీ నేతలపై దాడులు చేయడం తగదు
- బీసీ పార్టీ అని చెప్పుకుంటూ బీసీలకే వెన్నుపోటు పొడుస్తున్న చంద్రబాబు
- వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్




అనంతపురం, ఫిబ్రవరి 2 (అనంత ప్రభ)

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు అంబటి రాంబాబు, జోగి రమేష్ లపై దాడులు చేయడం తగదని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ పేర్కొన్నారు. మాజీ మంత్రులు పైన జరిగిన దాడులపై పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలోని జ్యోతిబాపూలే విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వంలో బీసీలపై దాడులు అధిగమయ్యాయన్నారు. బీసీ నేతలపై జరిగిన దాడులను భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ చేస్తున్న అరాచకాలు, అత్యాయత్నాలు, భౌతిక దాడులను రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిలు గమనించి వెంటనే టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. గతంలో రాజులు పరిపాలన చేతకాక ప్రజలను ఇబ్బంది పెడుతున్న సమయంలో ఇలాంటి దాడులు చేసే వారిని గుర్తు చేశారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొనసాగుతోంది అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతిపక్ష నాయకులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలకు, నాయకులు, కార్యకర్తలకు రక్షణ కరువైందని.. అలాంటిది సామాన్య ప్రజలకు ఏ విధంగా రక్షణ ఉంటుందో మీరే ఆలోచించుకోవాలన్నారు. మాజీ మంత్రులపై దాడులు, ఇళ్ళను తగలబెట్టడం, భౌతిక దాడులు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తలవంచుకునే విధంగా పరిపాలన కొనసాగిస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు మంచి పాలన అందించాల్సి ఉంది పోయి.. రాక్షస పాలన కొనసాగిస్తుందన్నారు. రెడ్ బుక్ స్టార్ లోకేష్.. మీ ప్రభుత్వంలో మీరు ఎన్ని దాడులు చేసిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఎవరు కూడా భయపడే ప్రసక్తే లేదని, అది గుర్తుపెట్టుకోవాలని తెలియజేశారు. బీసీ నేతలపై ఇలాగే దాడులు కొనసాగిస్తే తాము కూడా ఉద్యమించే రోజులు తొందరలోనే వస్తాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.

అనంతరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వై-యస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులపై టీడీపీ నేతలు చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు నాయుడుకి వయసు పెరిగినా.. బుద్ధి రాలేదని, డైవర్షన్ పాలిటిక్స్ చేసేదాంట్లో దిట్టగా మారారు అన్నారు. దాడులు ఇలాగే కొనసాగిస్తే చూస్తూ ఊరుకోమని ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఎస్ఈసీ సభ్యులు మీసాల రంగన్న మాట్లాడుతూ.. 40 ఏళ్ల రాజకీయ అనుభవం అంటూ చెప్పుకుంటూ చంద్రబాబు నాయుడు ఈ విధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రులపై, నాయకులపై దాడులు చేయించడం విడ్డూరంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అంటూ చెప్పుకుంటూనే ఈ విధంగా దాడులు చేయడం ఏంటని ప్రశ్నించారు. టీడీపీ నాయకులు ఇప్పటికైనా రాజ్యాంగాన్ని అనుసరిస్తూ పాలన కొనసాగించాలని ఈ సందర్భంగా కోరారు.

బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు దేవేంద్ర మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రవర్తన చేస్తున్న అరాచక పాలన ఆపాలని.. లేదంటే ప్రజలే తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. కర్మ సిద్ధాంతం అనేది ఇప్పుడు వెంటే ఉంటుందని అది తెలుసుకొని టీడీపీ నేతలు పాలన కొనసాగించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎన్నికల ముందు రాష్ట్రంలోని ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టాక హామీలు మరిచి వైసీపీ నాయకులు కార్యకర్తలు పై దాడులు చేయడం ఏంటని ప్రశ్నించారు.

అనంతరం మేయర్,డిప్యూటీ మేయర్ లు వసీం, వాసంతి సాహిత్య మాట్లాడుతూ.. 77 ఎల్ల స్వతంత్ర భారతంలో బీసీలకు రక్షణ కరువైందని, తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తే దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. మంచి పరిపాలన అందించమని చెప్పిన ఇలాంటి దాడులు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళ నేతల పైన కూడా దాడులు చేయడం ఏంటని, అధికారం ఇచ్చింది మంచి పరిపాలన అందించాలని ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని ఎంచుకున్నారన్నారు. మంచి పాలన అందిస్తే మేమే స్వాగతిస్తామని తెలియజేశారు.

బీసీ సెల్ నగర అధ్యక్షులు బోయ లక్ష్మన్న మాట్లాడుతూ.. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్, విడుదల రజిని లపై దాడులు చేయడం తగదని ఈ సందర్భంగా తెలియజేశారు. రాష్ట్రంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలకే రక్షణ కరువైపు సామాన్య ప్రజలకు ఎటువంటి రక్షణ ఉంటుందో మీరే తెలియజేయాలి అన్నారు. ఇప్పటికైనా టిడిపి నాయకులు మంచి పరిపాలన అందించే దిశగా అడుగులు వేయాలని.. ఆ దేవుని కోరుకుంటున్నాను తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వెన్నపూస రవీంద్రారెడ్డి, కొండ్రెడ్డి ప్రకాష్ రెడ్డి, చింత సోమశేఖర్ రెడ్డి, ఆలుమూరు శ్రీనివాస్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాలు నాయకులు సాకే చంద్ర, ఓబిరెడ్డి, రిలాక్స్ నాగరాజు, అమర్నాథ్ రెడ్డి, శ్రీదేవి, సైపుల్లా బేగ్, నరసింహులు, పామిడి వీరాంజనేయులు, చింతకుంట మధు, గోగుల పుల్లయ్య, నదీమ్ అహ్మద్, సంపంగి రామాంజనేయులు, సాకే చంద్రలేఖ, సగర నవీన్, ఉమ్మడి మదన్మోహన్ రెడ్డి, కాగజ్ఘర్ రిజ్వాన్, అనిల్ కుమార్ గౌడ్, సగర నవీన్, రాధాకృష్ణ, చంద్రగిరి రాధా యాదవ్, మాలపాటి శ్రీనివాసులు, జానీ, అమర్ నాథ్, కట్టుబడి తనిషా, థామస్, కుళ్లాయప్ప, వేముల నదీమ్ అహ్మద్, దామోదర్ రెడ్డి, రామ్మోహన్ గౌడ్, అమర్, చంద్ర, శేఖర్, చంద్రాయుడు, రమేష్, బాలాజీ, ఘని, వంశీ, హిదయతుల్లా, వెంకటేష్, బాబా సలామ్ ఆసిఫ్, నరేంద్ర, విష్ణువర్ధన్, హనుమంత రెడ్డి, భాస్కర్ రెడ్డి, శేఖర్, బెస్త వెంకటేష్, అప్పి, దాదు, ప్రభాకర్, పోతురాజు, చెన్నారెడ్డి, కైలాష్, వినీత్, బండారు శోభ, శోభ బాయి, కుళ్లాయి స్వామి, లబ్బే రాఘవ, భారతి తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రంలో పింక్ కలర్ మార్క్ ( గుడ్లు) 2 వ ట్రే మాయం





- గొటుకూరులో అంగన్వాడి టీచర్ నిర్వాకం
- గుడ్లు అన్లోడింగ్ కాకనే రిజిస్టర్లో సంతకాలు
- సెంటర్ కు ఫస్ట్, సెకండ్, థర్డ్, గుడ్లు ట్రేలు ఇవ్వగా సెకండ్ సెమ్ 132 గ్రుడ్లు మాయం
- విలేకరుల పర్యవేక్షణతో బట్టబయలైన సెంటర్ వ్యవహారం

కూడేరు, ఫిబ్రవరి 2 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని గొటుకూరు గ్రామం అంగన్వాడీ కేంద్ర నందు టీచర్ నిర్వాకంపై రోజురోజుకు హెచ్చు మీరుతున్న సమాచారం మేరకు పత్రిక విలేకరుల తనిఖీలో అంగన్వాడీ కేంద్రం ద్వారా చిన్నపిల్లలకు ఇచ్చిన గుడ్లు నిర్వాకం బట్టబయలైయింది. అంగన్వాడి కేంద్రంలో పర్వేక్షణ ఎవరు, అడిగేది ఎవరన్నట్టుగా వ్యవహారం సాగుతోంది. ఒక ప్రక్క చిన్న పిల్లల భవిష్యత్తు కోసం రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చిన్న పిల్లల కు పోషకాహారాన్ని అందిస్తూ ఉంటే స్థానిక అంగన్వాడీ టీచరు మాత్రమే తప్పులు, తడకగా రిజిస్టర్ ల నిర్వహణతో దాదాపు 132 గుడ్లు ట్రేలు మాయమైనట్టు తెలుస్తోంది. అంగన్వాడీ కేంద్రాలకు గుడ్లు సరఫరా చేస్తున్న నిర్వాహకులు ఆన్లైన్ అటెండెన్స్ రిజిస్టర్ల మేరకు మరియు చిన్నపిల్లల ప్రాతిపదికన కాంట్రాక్టర్లు గ్రుడ్లు ను పంపిణీ చేస్తారు. అయితే అంగన్వాడి సెంటర్ కు గుడ్లు ను పంపిణీ చేయకనే....రిజిస్టర్ లో అన్ని గుడ్లు ట్రేలు దించినట్లుగా అందినట్లుగా అంగన్వాడీ టీచర్ రిజిస్టర్లో సంతకాలు చేయడం విష్మయానికి గురిచేస్తోంది. సెంటర్ల లో ఇంత జరుగుతా ఉన్న అడిగే ఉన్నత నిర్వాహకులే కరవయ్యారు.కాగా సెంటర్ లో టీచర్ వ్యవహరిస్తున్న తీరు చూస్తా ఉంటే టీచర్ల నిర్లక్ష్యామా... లేక అధికారుల పర్యవేక్షణ లోపమా...? అన్నట్టుగా వ్యవహారం సాగుతోంది. ఏది ఏమైనా చిన్న పిల్లలకు ఇస్తున్న గుడ్లు మాత్రం రోజు రోజుకు మాయం అవుతుండడం చిన్నపిల్లల పై ప్రతాపం చూపిస్తున్నట్లుగా,.... అరకొరగా పౌష్టికాహారాన్ని చిన్న పిల్లలకు అందిస్తున్న వ్యవహారంపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు కేంద్ర నిర్వాహకురాలైన టీచర్ పొంతనలేని సమాధానలతో వ్యవహరించడం చాలా బాధాకరం, ఇది ఇలా ఉండగా సెంటర్ కు ముగ్గరు చిన్నపిల్లల హాజరు కాగా ఐదు గుడ్లు ను ఉడికించిన చిన్నపిల్లల హాజరుకు మించి గుడ్లను ఉడికించి, ఆరగించడం ఆనవాయితీగా మారింది. దాంతో చిన్నపిల్లలకు పూర్తిగా అన్యాయం జరుగుతుంది. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు వాపోయారు.

## కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి 109 వ జయంతి సభను విజయవంతం చేయండి



శింగనమల, ఫిబ్రవరి 2 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా సింగనమల మండలం లో విప్లవ కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి 109 వ జయంతి సభను విజయవంతం చేయండి సింగనమల్లో కరపత్రం విడుదల చేయడం జరిగింది 11 తారీఖున ఫిబ్రవరి నెల 2026 సంవత్సరం ఉదయం 10 గంటలకు కూడేరు మండలంలో ఆర్టీసీ బస్టాండ్ నుండి ఊరేగింపు కొనసాగిస్తూ ఉదయం 11 గంటలకు ఎస్ సి కమ్యూనిటీ హాల్లో ప్రాంగణంలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది భారత కమ్యూనిస్టు విప్ల ఉద్యమ మహోన్నత నాయకుడు కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి 1917 ఫిబ్రవరి 11న అనంతపురం జిల్లా సింగనమల మండలం తరిమెల గ్రామంలో భూస్వామ్య కుటుంబంలో జన్మించారు విద్యార్థి దశ నుంచి జాతీయ వలసవాద వ్యతిరేక జాతీయ భావాలను ప్రజా దృక్పథాన్ని అలవరించుకున్నాడు ఆయన నిరంతరం ప్రజల కోసం పేద ప్రజల కోసం ఉద్యమిస్తూ పోరాటం కొనసాగిస్తూ ఆయనేసినటువంటి ఉద్యమ బాట ఈ నాటుకు కొనసాగిస్తూ ముందుకు సాగించడం జరుగుతుంది ఆయన అమృతం నీ కొనసాగిస్తామని ఆయన వేసిన బాటలో నడుస్తామని ఆయన పట్టినటువంటి జెండా నీ మోస్తామని తుది వరకు అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా సభ్యుడు తరిమెల రామాంజనేయులు మరియు ఏసురత్నం ఎర్రి స్వామి సింగనమల కమిటీ సభ్యులు లక్ష్మి రంగయ్య శ్రీనివాసులు రమేషు నాగముని శంకర్ భాష మల్లప్ప సుంకన్న తదితరులు పాల్గొనడం జరిగింది

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం
## కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకున్నవారే ప్రత్యక్ష దైవం



పుట్టపర్తి, ఫిబ్రవరి 2 (అనంత ప్రభ)

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 28 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.15,48,425 ల ఆర్థిక చెక్కులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పుట్టపర్తి నియోజకవర్గంలో ఇప్పటివరకు 231 మందికి రూ.2 కోట్ల 37 లక్షల 73 931 రూపాయలను పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ ఇబ్బందుల్లో ఉన్న పేదలను ఆర్థికంగా ఆదుకోవాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ ఇంటి పెద్ద కొడుకుగా కొంత ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజలకు ఎన్నో మంచి కార్యక్రమాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును జీవితాంతం గుర్తుపెట్టుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలను కోరారు. ఆసుపత్రిలో చికిత్స పొంది లక్షలాది రూపాయలు వెచ్చించి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ఆర్థిక చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## చుక్కలూరులో పీహెచ్‌సీ ల్యాబ్ తనిఖీ



యాడికి, ఫిబ్రవరి 2 (అనంత ప్రభ)

జిల్లా మలేరియా అధికారి డి.ఓబులు ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుక్కలూరులో ల్యాబ్ తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పీహెచ్‌సీ చుక్కలూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లావణ్య, డాక్టర్ కేశవానంద ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు నిర్వహించారు.

ఈ సందర్భంగా పీహెచ్‌సీ ల్యాబ్‌ను తనిఖీ చేసిన అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్ నాగజ్యోతికి అన్ని రికార్డులు సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. అలాగే జ్వరంతో పీహెచ్‌సీకి వచ్చే ప్రతి ఒక్కరికీ డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గునియా సంబంధిత రక్త పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. అక్కడికి వచ్చిన గర్భవతులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతతో పాటు డ్రై డే ఫ్రైడే ప్రాధాన్యతను వివరించారు. సిహెచ్ఓ హేమలత గర్భవతులు 12 వారాల లోపలే తమ పేర్లు నమోదు చేసుకోవాలని, ప్రతి నెలా పీహెచ్‌సీకి వచ్చి తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రసవ సమయానికి 108 అంబులెన్స్ సేవల ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని తెలిపారు. అలాగే గర్భవతులు పోషక విలువలు గల ఆహారం తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, సిహెచ్ఓ హేమలత, ఎంపిహెచ్ఈఓ లక్ష్మన్న, మేల్ సూపర్వైజర్ ఎంపీ నారాయణ, చుక్కలూరు ఏఎన్ఎంలు సాయిలీల, మరియమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## తరిమెల రంగారెడ్డి మృతికి.. మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ నివాళి



అనంతపురం, ఫిబ్రవరి 2 (అనంత ప్రభ)

శింగణమల మండల వైయస్సార్ సీపీ నాయకులు, మాజీ సింగిల్ విండో సభ్యులు తరిమెల రంగారెడ్డి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి శింగణమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్, వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశీ గోకుల్ రెడ్డి లు తరిమెల గ్రామంలోని నివాసం వద్ద ఏర్పాటు చేసిన రంగారెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించారు. సందర్భంగా రంగారెడ్డి సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు

## వేపచెర్ల దిగువ తాండా లో వైసిపి గ్రామ కమిటీ ఎన్నిక



ఆత్మకూరు, ఫిబ్రవరి 2 (అనంత ప్రభ)

రాష్ట్ర వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాప్తాడు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సూచన మేరకు సోమవారం రోజున రంగంపేట గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ఆర్. కృష్ణ నాయక్ అధ్యక్షతన వేపచెర్ల దిగువ తండా నందు గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ నందు వందమంది సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆర్. కృష్ణ నాయక్, ఉప సర్పంచ్ పి.రామచంద్రనాయక్, కమిటీ సభ్యులు, గ్రామ వైయస్సార్ పార్టీ సభ్యులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి దంపతులకు తీవ్ర గాయాలు





యాడికి, ఫిబ్రవరి 2 (అనంత ప్రభ )

యాడికి మండలం కొట్టాలపల్లి గ్రామ సమీపంలో సోమవారం ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన గుంతలోకి దూసుకెళ్లిన ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల మేరకు తాడిపత్రి మండలం ఇగుదూరు గ్రామానికి చెందిన గంగరాజు, అనసూయ దంపతులు యాడికి మండలంలోని చింతలాయపల్లె గ్రామంలో ఉన్న తమ కుమార్తెను చూసి, ద్విచక్ర వాహనంపై స్వగ్రామం ఇగుదూరుకు తిరిగి వెళ్తున్నారు. ఈ క్రమంలో కొట్టాలపల్లి గ్రామ సమీపానికి చేరుకోగానే వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గుంతలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో గంగరాజు, అనసూ-యలు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్ సిబ్బంది రవిశంకర్ దంపతులను తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## పెంచినభూములుధరలు తగ్గించి రిజిస్ట్రేషన్ చార్జీలుతగ్గించాలి




శింగనమల, ఫిబ్రవరి 2 (అనంత ప్రభ)

శింగనమల మండల తహశీల్దార్ కార్యాలయము దగ్గర ఎపిరైతు సంఘము అద్వర్యంలో భూముల ధరల పెంపుపై నిరసన తధనంతరము డిప్యూటి తహశీల్దార్ సూర్యప్రతాప్ ఏవోఅన్వేష్ కూమార్ వినతిపత్రము అందించడము జరిగింది.

ఈ సంధర్భంగా జిల్లారైతు సంఘము అద్యక్షులు డి.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ,

కూటమిప్రభుత్వము భూములుధరలు పెంచి క్రయవిక్రయాల రిజిస్టేషన్ ధరలుఅమాంతంగా 10నుండి20శాతము పెంచడమువలన పేదలపైన అధనపుబారాలు పడుతున్నాయి గతప్రభుత్వములో 2023సఃలో ఒకేసారి20శాతము నుండి 30శాతము పెంచడమువలన రాబోయే పదిహేను సంవత్సరాలకు పెంచాల్సిని వాల్యుషేన్ ను ఇప్పటికే పెంచిపేదలపై గుదిబండ వేయడము సరికాదు ఇప్పటికైనా పునరాలోచించాలి,

ఒకఎకరా భూమికోనుగోలు చేయాలన్నా అధనంగా 20వేలు వెచ్చించాల్సిందే సెంటుస్థలము కోనాలన్నా పదివేలు అధనంగా ఖర్చుచేయాల్సిందే క్రయ విక్రయాలలో చిన్న సన్న కారులు రైతులు,పేద లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారు అందువలనే సబ్ రిజిస్టార్ కార్యాలయాలలో దస్తావేజులు వ్రాయడమే తగ్గిపోయాయి భూములు విలువ పెరిగితే ప్రభుత్వానికే

అదాయవనరులు చిన్నసన్నకారు రైతులుకేమోఉపయోగమేమిలేదు అందుకొసము పెంచినభూములు ధరలు తగ్గించి అన్నివర్గాల ప్రజలకు చేయూతన అందించాలని అంధ్రప్రదేశ్ రైతుసంఘముద్వారా డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమములో సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్ ,సిపిఐ మండల సహాయకార్యదర్శి చేనేత మధు, రైతు సంఘం మండల అద్యక్షులుబయన్న ,సిపిఐ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, మునుస్వామి, రామ సుబ్బారెడ్డి, నారప్ప, రూప్లా నాయక్,కోనప్ప, రామాంజనేయులు, బాల్రెడ్డి వెంకటేష్ నాయక్, లక్ష్మీదేవి గంకా భాయ్ సుంకన్నతదితరులు పాల్గోనడమైనది

## రోడ్డుకు అడ్డంగా నిర్మించిన ఇంటిని తొలగించాలి.



అనంతపురం, ఫిబ్రవరి 2 (అనంత ప్రభ)

అనంతపురం పట్టణశీ హమాలి కాలనీ 26 డివిజన్లో సర్వే నెంబర్ 318 మరియు 322:1ఎ. నందు సుధాకర్ యాదవ్ అనే వ్యక్తి రోడ్లను అక్రమంగా ఆక్రమించుకుని ఈ ఇండ్లు నిర్మిస్తున్నాడు అదేవిధంగా రోడ్లకు అడ్డంగా బండలనాటి ప్లాట్లుగా మార్చి అమ్మకానికి పెట్టడం జరిగింది. ఈ విషయాన్ని కాలనీవాసులు పి జి ఆర్ ఎస్ నందు కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. అక్రమంగా ఇండ్లు నిర్మించిన ఇళ్లను. రోడ్డుకు అడ్డంగా నాటిన బండలను వెంటనే తొలగించి. రాకపోకలు సాగించేందుకు అవకాశం కల్పించాలని కలెక్టర్ ని కోరడం జరిగింది. ప్రభుత్వ లేఔట్ లో ప్రకారం రోడ్లు పబ్లిక్ అవసరాలకు తీసిన ప్లాట్లు ఇల్లు కట్టి అమ్ముతున్నారు. ఇది ఒక వ్యాపారంగా మార్చుకొని ధనార్దనే దేయంగా పాటుపడుతున్నారు. ఈ విషయాన్ని ఎస్పీ గారి దృష్టికి కూడా తీసుకువెళ్లి వెంటనే అక్రమంగా నిర్మించిన ఇండ్లను తొలగించాలని డిమాండ్ చేస్తున్నాము. నగరపాలక సంస్థ అధికారులు రోడ్లు ఆక్రమించుకుని ఇండ్లు కడుతుంటే చోద్యం చూస్తున్నారు ఈ విషయంలో నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో హమాలి కాలనీవాసులు చిన్న పెద్దన్న. నెరమెట్ల ఎల్లన్న. బంగి ఓబుళపతి. చంద్రశేఖర్. లక్ష్మీనారాయణ క్రాంతి. జయరాం, ఓబుల్ పతి, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో విస్తృతంగా వాహనాల తనిఖీలు...

పుట్టపర్తి, ఫిబ్రవరి 2 (అనంత ప్రభ)

మద్యం తాగి వాహనం నడపడం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటిని నివారించేందుకు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం మద్యం తాగి వాహనాలు నడిపే డ్రైవర్ల వల్ల సంభవించే ప్రమాదాలను నిరోధించేందుకు ఈ తనిఖీలు విస్తృతంగా చేపడుతున్నారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారికి జరిమాణాలు విధించారు.

ప్రతి ఒక్కరూ హెల్మెట్ వాడాలని సూచించారు.

డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. ప్రయాణికుల భద్రత కోసం ట్రాఫిక్ నియంత్రణను కూడా కట్టుదిట్టం చేశారు.

రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు రోజూ క్రమం తప్పకుండా చేపడుతున్నారు.

## లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్త సమ్మెను జయప్రదం




ఆదోని, ఫిబ్రవరి 2 (అనంత ప్రభ)

చేయాలిఆదోనిలో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆదోని పట్టణంలోని రెవెన్యూ భవన్ నందు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీ.ఎస్. గోపాల్, బి. వెంకన్న, జి. ఎం. కప్ప అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.డి. అంజిబాబు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే. అజయ్ బాబు ఐఎన్‌టీయూ నాయకులు దేవి శెట్టి ప్రకాష్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే. వెంకటేశులు రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

ప్రధాన డిమాండ్లు

నాయకులు మాట్లాడుతూ, నాలుగు లేబర్ కోడ్స్‌ను పూర్తిగా రద్దు చేయాలి అంగన్వాడీ, ఆశా, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి, రవాణా రంగం, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి, అసంఘటిత రంగ కార్మికులకు జీవిత భద్రత కల్పించాలి, ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటు పెట్టుబడులను వెంటనే నిలిపివేయాలి, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలి, కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలి, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి, అని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ల సాధనకై దేశవ్యాప్తంగా 12వ తేదీన జరగనున్న సమ్మెలో ఉద్యోగులు, కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని ఐక్యమత్యంతో విజయవంతం చేయాలని నాయకులు కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు సంజయ్, డీఎస్ఎఫ్ నాయకులు ఉదయ్, సీఐటీయూ నాయకులు తిప్పన, లక్ష్మన్న, హనుమంతు, కృష్ణమూర్తి

ఏఐటీయూసీ నాయకులు ఓబి. నాగరాజు, బి. రాజు, భీమేష్, గంగన్న

ఐఎఫ్‌టీయూ నాయకులు నరసన్న తదితరులు పాల్గొన్నారు

## అంబటి రాంబాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన గడ్డా ఫక్రుద్దీన్



ఆదోని, ఫిబ్రవరి 2 (అనంత ప్రభ)

మన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను గడ్డా ఫక్రుద్దీన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి తీవ్రంగా ఖండించారు.వ్యక్తిగత కక్షలతో ప్రజా వేదికలను దుర్వినియోగం చేయడం రాజకీయ నైతికతకు పూర్తిగా విరుద్ధమని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రిపై వాడిన భాష విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉందని, ఓటమి నిరాశతో కొందరు నాయకులు హద్దులు దాటి మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు.

హుందాగా ఉండాల్సిన రాజకీయ నాయకులు సహనం కోల్పోయి మాట్లాడటం సరికాదని, ప్రజాప్రతినిధులు సమాజానికి ఆదర్శంగా ఉండాలే గానీ దిగజారి మాట్లాడటం ప్రజాస్వామ్య సంస్కృతికి హానికరమని గడ్డా ఫక్రుద్దీన్ తెలిపారు. వ్యక్తిగత దూషణలకు ప్రతిస్పందన సహజంగానే వస్తుందని, అయితే ఇలాంటి పరిస్థితులు రాకుండా మాటల్లో సంయమనం పాటించాల్సిన బాధ్యత ప్రతి నాయకుడిపై ఉందని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో విమర్శలు అవసరమే అయినప్పటికీ అవి విధానాలపై మాత్రమే ఉండాలని, వ్యక్తుల గౌరవాన్ని దెబ్బతీసేలా ఉండకూడదని సూచించారు. ఇటువంటి వ్యాఖ్యలు పూర్తిగా నిస్పృహతో కూడుకున్నవిగా కనిపిస్తున్నాయని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాజకీయ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి గారిపై అవమానకర వ్యాఖ్యలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీయాలనే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఇలాంటి అసభ్య రాజకీయాలకు రాష్ట్రంలో స్థానం లేదని, ప్రజలే తగిన సమయంలో తగిన తీర్పు ఇస్తారని అన్నారు.

అంబటి రాంబాబు వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, బహిరంగంగా భేషరతుగా క్షమాపణ చెప్పాలని గడ్డా ఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు. ఇకనైనా సంయమనం పాటించి బాధ్యతాయుతంగా మాట్లాడాలని హితవు పలికారు. సభ్య సమాజం ఇలాంటి చర్యలను సహించదని, ప్రజాస్వామ్య విలువలను కాపాడటం ప్రతి రాజకీయ నాయకుడి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు

## అనంతపురంలో రాజు గార్డెన్ వేదికగా ఎనిమిదవ అనంత షార్ట్ ఫిలిం ఫెస్టివల్ అవార్డు కార్యక్రమం






తాడిపత్రి, ఫిబ్రవరి 2 (అనంత ప్రభ)

8 అనంత షార్ట్ ఫిలిం ఫెస్టివల్ అవార్డు కార్యక్రమానికి అధ్యక్షుడు రషీద్ భాష ఆహ్వాన మేరకు ముఖ్య అతిథులుగా హాజరైన తిరుపతి ఏఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, జిల్లా డిప్యూటీ కలెక్టర్ గడ్డం రామకృష్ణారెడ్డి, ఏపీ హెచ్ ఎస్ జి స్టేట్ సెక్రటరీ, బి.యన్.రెడ్డి ఫిలిమ్స్ అధినేత బాణా నాగేశ్వర్రెడ్డి వారి చేతుల గుండా ప్రతిభావంతులకు అవార్డులు అందజేయడం జరిగినది

అనంతపురం నగరంలోని రాంనగర్‌లో ఉన్న రాజు గార్డెన్ వేదికగా ఎనిమిదవ అనంత షార్ట్ ఫిలిం ఫెస్టివల్ అవార్డు కార్యక్రమం అట్టహాసంగా, కళాప్రియుల హృదయాలను ఆకట్టుకునే విధంగా నిర్వహించబడింది.

ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఆర్ఓ రామకృష్ణారెడ్డి, తిరుపతి ఏఎస్పి ఆర్ల శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ సెక్రటరీ, బి.యన్ రెడ్డి ఫిలిమ్స్ అధినేత బాణా నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఆర్టిఐ హోన్నరుప్ప,ఎన్ ఎం డి ఎస్ ఎస్ గౌరవాధ్యక్షులు,ఆర్.టి.ఐ జిల్లా పూర్వ ఉపాధ్యక్షులు కోడేగంటి నబి రసూల్, విలక్షణ నటుడు సిద్దిగాళ్ల నరేష్ హాజరై, యువ కళాకారులను ప్రోత్సహిస్తూ కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చారు.నగర ప్రముఖుల సమక్షంలో ఈ వేడుక ఘనంగా జరిగాయి

ఈ సందర్భంగా అనంత ఫిలిం సొసైటీ అధ్యక్షులు రషీద్ భాష, యాంకర్ రమేష్ మాట్లాడుతూ... వారం రోజుల పాటు లఘు చిత్రాల ప్రదర్శనలు నిర్వహించామని, ఈ పోటీకి దేశవ్యాప్తంగా 142 లఘు చిత్రాలు రావడం గర్వకారణమని తెలిపారు. వాటిలో 60 లఘు చిత్రాలను ఎంపిక చేసి, 24 విభిన్న కేటగిరీలలో ప్రతిభావంతులకు అవార్డులు ప్రదానం చేయడం జరిగిందని వెల్లడించారు.

ఈ వేడుకలో డైరెక్టర్లు, నిర్మాతలు, ఆర్టిస్టులు, డిఓపీలు, సంగీత దర్శకులు సహా సినిమా రంగానికి చెందిన అన్ని విభాగాల ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.

అలాగే ఈ లఘు చిత్రాలకు న్యాయనిర్ణేతలుగా వెంకట కన్నా కట్ట, వెంకటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం సాయి, దుర్గా రమేష్ గార్లు తమ విలువైన సేవలు అందించి, ప్రతిభకు న్యాయం చేశారని వారు తెలిపారు

## ఆదోని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు




ఆదోని, ఫిబ్రవరి 2 (అనంత ప్రభ)

మద్యం సేవించి వాహనం నడిపిన డ్రైవర్‌కు 30 రోజులు జైలు శిక్ష

ఆదోని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ ఎన్. రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో, ఎస్సై రామ్‌నాథ్ నేతృత్వంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో కీలక ఘటన వెలుగులోకి వచ్చింది.

నిన్న రాత్రి బొలెరో వాహనాన్ని మద్యం సేవించి నడుపుతున్న సమయంలో, పోలీసులు బ్రీత్ అనలైజర్ ద్వారా తనిఖీ చేయగా డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు నిర్ధారణ అయింది.డ్రైవర్ పేరు భీమ్ సింగ్, తండ్రి పేరు ఫాబుదెన్, వయస్సు 31 సంవత్సరాలు. మద్యం సేవించి వాహనం నడిపిన నేరానికి సంబంధించి కేసు నమోదు చేసి, ముద్దాయిని కోర్టుకు హాజరుపరిచారు.

ఈ కేసును విచారించిన × అడిషనల్ జేఎఫ్‌సిఎం కోర్టు, ఆదోని వారు, మద్యం మత్తులో వాహనం నడపడం తీవ్ర నేరమని పేర్కొంటూ, ముద్దాయికి 30 రోజులు (ఒక నెల) జైలు శిక్ష విధించారు.కోర్టు ఆదేశాల మేరకు ముద్దాయిని ఈరోజు ఆదోని సబ్ జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ, “మద్యం సేవించి వాహనం నడపడం వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రజల ప్రాణాల భద్రత కోసమే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కఠినంగా నిర్వహిస్తున్నాం. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు” అని హెచ్చరించారు.

ప్రజలు చట్టాన్ని గౌరవించి, రోడ్డు భద్రతకు సహకరించాలని పోలీసులు కోరారు







## దయాబెటిస్ రోగుల కోసమే ఈ తియ్యని పాయసం రెసిపి



దయాబెటిస్ రోగులు టేస్టీ పాయసాలకు దూరంగా ఉండాల్సిందేనా? జీవితాంతం నోరు కట్టేసుకోవాల్సిందేనా? అవసరం లేదు. ఇలా తీయడి పాయసాలు తయారుచేసుకుని తినవచ్చు. వీటిని తినడం వల్ల స్వీట్ తిన్న ఫీలింగ్ కలుగుతుంది. స్వీట్ క్రేవింగ్స్ కూడా తీరుతాయి. వీటిని తయారుచేయడం చాలా సులువు. పైగా ఇందులో చక్కెర, బెల్లం వంటివి వినియోగించము. కాబట్టి ఆరోగ్యం కూడా.

కావాల్సిన పదార్థాలు
పాలు – రెండు కప్పులు
కుంకుమ పువ్వు – అయిదు రేకులు
ఆర్టిఫిషియల్ చక్కెర గుళికలు – మూడు టీస్పూన్లు
బియ్యం – పావు కప్పు
పిస్తాలు – నాలుగు
యాలకుల పొడి – అర స్పూను

తయారీ ఇలా
1. పాలు ముందుగా మరిగించి పక్కన పెట్టుకోవాలి.
2. బియ్యాన్ని ముందుగానే మూడు గంటల పాలూ నానబెట్టాలి. వాటిని నీళ్లు వడకట్టి మెత్తగా రుబ్బుకోవాలి.
3. చిన్న గిన్నెలో పాలు వేసి, కుంకుమ పూలను నానబెట్టాలి.
4. పిస్తా పప్పును తరగి పక్కన పెట్టుకోవాలి.
5. మరిగించిన పాలను గిన్నెలో వేసి స్టవ్ మీద పెట్టుకోవాలి.
6. చిన్న మంటపై ఉడికించాలి. అందులో బియ్యం పేస్టును వేసి గరిటెతో తిప్పుతూ ఉండాలి.
7. అందులో పచ్చి యాలకుల పొడి కూడా వేసి కలపాలి.
8. ఆర్టిఫిషియల్ చక్కెర గుళికలను మెత్తటి పేస్టులా చేసి వాటిని వేసి కలపాలి. చిక్కని పా-యసంలా అయ్యాక స్టవ్ కట్టేయాలి.
9. పిస్తా పప్పును సన్నగా తరిగి పైన చల్లుకోవాలి. టేస్టీ పాయసం రెడీ అయినట్టే.

## వేసవిలో ఇన్ఫ్లమేషన్ తగ్గించే మూలికలు ఇవే..!

వేసవి కాలం ఇన్‌ఫ్లమేషన్ సీజన్. ఈ సీజన్‌లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి.. ఇవి శరీర రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తాయి. ఇది ఇన్‌ఫ్లమేటరీ రెస్పాన్స్‌కు అవకాశం ఎక్కువగా కల్పిస్తుంది. మన శరీరంలో వాపు, మంట కారణంగా కడుపులో సమస్యలు, అలర్జీలు, తలనొప్పి, కీళ్ల నొప్పులు, చర్మంపై దద్దుర్లు వంటి అనేక సమస్యలకు దారి తీస్తుంది. మన శరీరంలోని ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను తగ్గించడానికి.. అనేక శక్తివంతమైన మూలికలు, సుగంధ ద్రవ్యాలు సహా-యపడతాయి. ఇవి శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌తో పోరాడటంతో పాటు, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఈ వేసవిలో మీ ఆరోగ్యానికి మేలు చేసే మూలికలు, సుగంధ ద్రవ్యాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

పసుపు..

పసుపులో ఔషధ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఆయుర్వేదంలో అనేక వ్యాధుల చికిత్సలో పసుపును వినియోగిస్తారు. కర్కుమిన్ ఒక శక్తివంతమైన యాంటీఇన్ఫ్లమేటరీ ఏజెంట్‌గా పనిచేస్తుంది. పసుపు కీళ్లనొప్పులు, దయాబెటిస్, క్యాన్సర్ వంటి సమస్యల్లో వాపును తగ్గించడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, జీర్ణవ్యవస్థను శాంతపరచడానికి సహాయపడుతుంది. మీరూ తీసుకునే ఆహారం, పానీయాలలో పసుపు తీసుకుంటే మీ ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

అల్లం..
అల్లం అద్భుతమైన హెర్బ్. అల్లంలో జింజెరోల్స్, షోగోల్స్‌లో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవి శరీరంలో నొప్పి, వాపు, మంటను తగ్గించడానికి సహాయపడతాయి. అల్లంలోని ఔషధ గుణాలు.. రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి, పొట్టకు ఉపశమనం కలిగిస్తుంది. వేసవికాలంలో మీ ఆహారంలో మసాలాగా అల్లాన్ని తీసుకుంటే మంచిది. అల్లం టీ తాగినా మంచిదే.

దాల్చిన చెక్క..
దాల్చిన చెక్కలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు మెండుగా ఉంటాయి. ఇవి శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతాయి, రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. దీనిని ఓట్ మీల్, స్మూతీస్, వంటల్లో మసాలాగా దాల్చిన చెక్కను తీసుకోండి.

ఈ మూలికలతో.. శరీరంలో మంట, వాపు తగ్గుతాయి..!
వెల్లుల్లి..
వెల్లుల్లిలో శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. వెల్లుల్లి మీ డైట్‌లో చేర్చుకుంటే శరీరంలో ఇన్ఫ్లమేషన్ తగ్గిస్తుంది, రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇన్ఫ్లమేషన్ వల్ల కలిగే ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. దీనిని వంటల్లో వేసుకుని తీసుకోవచ్చు, పచ్చిగా తిన్నా మంచిదే.

రోజ్మేరీ..
రోజ్మేరీని మెడిటరేనియన్ వంటకాలలో ఎక్కువగా వాడుతూ ఉంటారు. రోజ్మేరీలో రోస్మరినిక్ యాసిడ్ ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనం. ఇది శరీరంలో మంటను తగ్గించడానికి సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని మెరుగుపరచి, జీర్ణక్రియను ప్రోత్సహిస్తోంది.

తులసి
తులసిలో ఇటాలియన్ వంటకాల్లో ఎక్కువగా వాడుతూ ఉంటారు. ఇందులో యూజీనాల్ అనే సమ్మేళనం ఉంటుంది, దీనికి యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. తులసి జీర్ణక్రియను మెరుగుపరచడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి తోడ్పడుతుంది. . దీనిని సలాడ్‌లలో మసాలాగా, పాస్తాలో వేసుకుని తినొచ్చు. ఉదయం పూట నాలుగు ఆకులు తిన్నా మంచిదే.



## నోటి పూతతో బాధపడుతున్నారా..? ఈ టిప్స్ ఫాలో అయితే త్వరగా తగ్గుతాయ్..!



ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. శరీరంలో వేడి ఎక్కువ అవ్వడం, అధిక ఒత్తిడికి గురవడం, డీహైడ్రేషన్, నిద్రలేమి, విటమిన్ బి12, సి లోపం, వైరల్, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల కారణంగా నోటి ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. నోటి పూత నోటి లోపల, చిగుళ్ల అడుగుభాగం, బుగ్గలు, పెదవులు, నాలకపై కూడా వస్తూ ఉంటుంది. నోటు పూత ప్రాణాంతకం కానప్పటికీ.. వీటి కారణంగా తీవ్రమైన నొప్పి ఉంటుంది. నోటి పూత ఉంటే..కనీసం లిక్విడ్ ఫుడ్ తీసుకోవడానికీ కష్టంగా ఉంటుంది. కొన్ని ఇంటి చిట్కాలతో నోటి పూతను సులభంగా తగ్గించుకోవచ్చు. అవేంటో తెలుసుకోవాలంటే.. ఈ స్టోరీ చదివేయండి.

తేనె..
నోటి ఆల్సర్లను తగ్గించడానికి తేనె ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. నోటి పూత ఉన్నచోట తేనె పొడిబారిన చర్మానికి ఉపశమనాన్ని కలిగిస్తాయి. తేనెలో చిటికెడు పసుపు కలిపి అప్లై చేస్తే.. మీకు మరింత త్వరగా రిజల్ట్స్ వస్తాయి.

కలబంద..

మన చర్మానికి కలబంద వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి మనందరికీ తెలుసు. నోటి పూతను తగ్గించడానికి కలబంద సమర్థవంతంగా పని చేస్తుంది. మీరు నోటి పూతతో బాధపడుతుంటే.. తాజా కలబంద గుజ్జును వాటిపై అప్లై చేయండి. కలబందలోని యాంటీసెప్టిక్ గుణాలు.. నోటి అల్సర్ల నుంచి త్వరగా ఉపశమనం ఇస్తాయి.

గసగసాలు..
శరీరంలో వేడి పెరిగినా.. నోటి అల్సర్లు వస్తాయి. మన బాడీలో వేడిని తగ్గించడంలో గసగసాలు సహాయపడతాయి. ఒక టేబుల్ స్పూన్ పొడిచేసిన గసగసాలకు, అంతే పరిమాణంలో పంచదారను జతచేసి, సమస్య తగ్గే వరకు రోజూ రెండు లేదా మూడు సార్లు తీసుకుంటే త్వరగా తగ్గుతాయి.

నెయ్యి..
నెయ్యి వాపును తగ్గిస్తుంది, నోటి అల్సర్లతో బాధపడేవారికి.. నెయ్యి గొప్ప ఔషధంలా పనిచేస్తుంది. మీ వేలితో కొద్దిగా స్వచ్ఛమైన నెయ్యి తీసుకొని అల్సర్‌లపై రాయండి. కొద్దిసేపు అలాగే ఉంచి, ఆ తర్వాత సాధారణ నీటితో మీ నోటిని శుభ్రం చేసుకోండి. రోజుకు ఒక్కసారైనా ఇలా చేస్తే.. మీ త్వరితగతిన ఉపశమనం లభిస్తుంది.
నమలడం వల్ల ఈ సమస్య దూరం అవుతుంది.

## ఈ కాండం రసం తాగితే.. యూరిక్ యాసిడ్ సమస్య తగ్గుతుంది..!

ఈ రోజుల్లో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడం తీవ్రమైన ఆరోగ్య సమస్యగా మారుతోంది. శరీరంలో యూరిక్ యాసిడ్ మోతాదులు పెరిగితే... అది సాధారణంగా కాలి బొటనవేలి ఎముకల మధ్యనో లేదా ఏ మోకాలు ప్రాంతంలోనో ఓ స్ఫటికంగా రూపొందుతుంది. అక్కడి ఎముకలతో ఒరుసుకుపోతూ.. తీవ్రమైన నొప్పి వస్తుంది. దీన్నే గౌట్ సమస్య అంటారు. మనం తీసుకునే ఆహారంలోని ప్యూరిన్స్ విచ్ఛిన్నం అయినప్పుడు యూరిక్ యాసిడ్ ఏర్పడుతుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ ఉత్పత్తి పెరిగినా, విసర్జన సరిగా జరగకపోయినా అది రక్తంలో నిలిచిపోయి గౌట్‌కు దారి తీస్తుంది. దీర్ఘకాలం యూరిక్ యాసిడ్ మోతాదులు ఎక్కువగా ఉంటే.. గుండె, మూత్రపిండాలు, కాలేయం వంటి అవయవాలపై దుష్ప్రభావం చూపుతుంది.

యూరిక్ యాసిడ్ సమస్యకు చెక్ పెట్టడానికి ప్యూరిన్ అధికంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. దీని స్థాయిలు తగ్గించడానికి మెడిసిన్స్ కూడా ఉన్నాయి. అయితే, మీరు యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడానికి.. ఆయుర్వేద నివారణలు కూడా ప్రయత్నించవచ్చు.

తిప్పతీగ..

ఆయుర్వేదంలో వాడే అద్భుతమైన ఔషధ మొక్క తిప్పతీగ. సంస్కృతంలో దీన్ని అమృతవల్లి అంటారు. అంటే మరణం లేకుండా చేసేదని అర్థం. దీని ఆకులు, కాండం, పువ్వు, వేరు, విత్తనం... ఇలా మొక్క మొత్తం ఔషధగుణాలు నిండి ఉంటాయి. ఇందులో మినరల్స్, లవణాలు ఎక్కువగా ఉంటాయి. దీని ఔషధ గుణాలు చాలావరకు కాండం, ఆకుల్లో ఉంటాయి. ఈ సమర్థమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగనిరోధకశక్తిని మెరుగుపరుస్తుంది. తిప్పతీగ యూరిక్ యాసిడ్, గౌట్ సమస్యకు చెక్ పెట్టడానికి అద్భుతమైన మూలిక, ఇది శరీరంలో పెరిగిన యూరిక్ యాసిడ్ స్థాయిలను న్యూట్రల్ చేతుంది.

తిప్పతీగ కాండం నుంచి సేకరించిన రసం.. గౌట్ సమస్యకు అద్భుతమైన ఔషధంలా పనిచేస్తుందని 2017లో జరిపిన ఓ అధ్యయనం స్పష్టం చేసింది. ఎందుకంటే ఇది శరీరంలో పెరిగిన యూరిక్ యాసిడ్ స్థాయిలను న్యూట్రల్ చేస్తుంది.

ఈ లాభాలు ఉంటాయి..

తిప్పతీగలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ స్పాస్మోడిక్, యాంటీ అలెర్జిక్, యాంటీ హెచ్‌ఐవి, యాంటీకాన్సర్ గుణాలు మెండుగా ఉంటాయి. కామెర్లు, మూత్ర సమస్యలు, చర్మ వ్యాధులు, మధుమేహం, రక్తహీనత, ఇన్‌ఫ్లమేషన్, అలర్జీలు.. ఇలా అనేక సమస్యల నివారణలో ఈ తీగని వాడతారు. తిప్పతీగ ఆకులతో చేసిన అరటీస్పూను పొడిని ఉదయం, రాత్రి భోజనం తరవాత నీళ్లలో కలిపి తీసుకుంటే దయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుంది. దీని ఆకులలో ప్రొటీన్, కాల్షియం, ఫాస్పరస్, ఫ్లేవనాయిడ్లు, ఆల్కలాయిడ్స్ , గ్లైకోసైడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. డెంగీ, అలర్జీతో వచ్చే జ్వరాలన్నింటికీ తిప్పతీగ మంచి మెడిసిన్‌లా పని చేస్తుంది. కాడలతో సహా దీని ఆకుల్ని మెత్తగా నూరి, నీళ్లలో కలిపి జ్యూస్ / టీ రూపంలో ఖాళీ కడుపుతో తాగితే మంచి రిజల్ట్స్ ఉంటాయి.

ఎలా తీసుకోవాలి..?

తిప్పతీగ తాజా ఆకులు, కాండం తీసుకోని వాటిని రాత్రంతా నీటిలో నానబెట్టండి. ఉదయాన్నే గ్రైండ్ చేసి 1 గ్లాసు నీళ్లలో వేసి సగం అయ్యేవరకు మరిగించాలి. ఆ తర్వాత దీన్ని ఫిల్టర్ చేసి తాగొచ్చు.
తాజా తిప్ప తీగను ఆకులతో పాటు దంచి, రసం తీసి తాగొచ్చు. ఎండించి పొడి రూపంలోనూ తీసుకోవచ్చు. చెంచాడు చూర్ణాన్ని వేడినీటిలో కలిపి గానీ కషాయంగా కాచుకొని గానీ తాగొచ్చు. కాండం, ఆకుల రసమైతే పావు కప్పు నుంచి అర కప్పు వరకు తీసుకోవచ్చు.






# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?




కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.

# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..


ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-వైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచిది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉ-ంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?

సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండిది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

దేవీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉ-ంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉ-ంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభి-ప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com